
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-



# ఆ ఆరుగురు ఎవరు?

## కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## నాలుగు పదవుల భర్తీ దిశగా అడుగులు

- హీటెక్కిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్..
- ప్రధాని మోదీతో భేటీ అయ్యే అవకాశం..
- నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పిసిసి చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడింది.
- తాను అనుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా హైకమాండ్‌ను ఒప్పించాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు

**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతోనూ సిఎం భేటీ అయ్యే అవకాశం ఉంది. వరద నష్టం అంచనాలకు సంబంధించి కేంద్ర సాయాన్ని కోరనున్నారు. భేటీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షం సృష్టించిన బీభత్సం, అస్తి, ప్రాణ, పంట నష్టాలపై సీఎం రేవంత్ ప్రధాని మోదీకి సమగ్ర నివేదికను అందజేయనున్నారు. దీనికి సంబంధించిన అపాయింట్‌ను ఫిక్స్ అయినట్టుగా తెలుస్తోంది. మరోవైపు ఢిల్లీ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో నేడు భేటీ కానున్నారు. అదేవిధంగా వరద బాధితుల సహాయార్థం కేంద్రం నుంచి నిధులు విడుదల చేసి ఆదుకోవాలని హెూంమంత్రిని కోరనున్నారు. సిఎంతో పాటు ఢిల్లీకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా వెళ్లారు. పీసీసీ చీఫ్‌గా ఎంపికైన తర్వాత మహేశ్ కుమార్ తొలిసారి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్టీ పెద్దలను పీసీసీ చీఫ్ మర్యాదపూర్వకంగా కలవనున్నారు. సీఎంతో మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటిస్తున్నారు.

**మంత్రవర్గ విస్తరణపై చర్చించే అవకాశం**

కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సోనియాగాంధీని రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ కలువనున్నారు. సాయంత్రం కాంగ్రెస్ హైకమాండ్‌తో రేవంత్ రెడ్డి చర్చలు జరిపే అవకాశం ఉంది. ఈరోజు క్లారిటీ రాకపోతే.. రేపు కూడా ఢిల్లీలోనే ఉండి ఆరు పేర్లను ఫైనల్ చేయనున్నారు. నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పిసిసి చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడింది. డిసెంబర్ 7న సిఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఇంకా ఆరు కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. హెూం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సిఎం వద్దే ఉన్నాయి. కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధాన లక్ష్యం.. కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవడం. ఇందు కోసంఆయన చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. - మిగతా3లో



## సీపీఎం నేత సీతారాం ఏచూరి కన్నుమూత

- కొంతకాలంగా తీవ్ర శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఏచూరి
- 2015లో సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్ కారత్ నుంచి ఆయన బాధ్యతలు
- నేషనల్ ఫ్రంట్ , యునెటెడ్ ఫ్రంట్ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర
- సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఎయిమ్స్ కు దానం చేసిన కుటుంబ సభ్యులు
- వైద్య విద్యార్థులకు బోధనలో భౌతికకాయం ఉపయోగించుకోవాలన్న కుటుంబం
- ఓ ప్రకటన ద్వారా వెల్లడించిన ఢిల్లీ ఎయిమ్స్



## పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా

- ఇందిరమ్మ రాజ్యం అంటే.. ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేకపోవడమేనా?: కేటీఆర్
- ఫ్యాక్షన్, రౌడీ రాజకీయాలకు తెలంగాణను అడ్డాగా మార్చేస్తుంటే బాధగా ఉంది

## తాగుబోతులకు అడ్డగా జమ్మికుంట నాయిని చెరువు





**షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 12**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నాయిని చెరువు కట్ట పైన మొన్న జరిగిన ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు హెలిప్యాడ్ దిగడానికి నాయిని చెరువు కట్టపై స్థలాన్ని కేటాయించడం జరిగింది. అటువంటి నేలపైన చాలా రోజుల నుండి ప్రతి రోజూ సాయంత్రం తాగు బోతులకు మద్యం సేవించడానికి అడ్డగా మారిన హెలిప్యాడ్ యువత రాత్రి అయితే చాలు నాయిని చెరువు కట్ట పైన మద్యం సేవించి బర్త్ డే పార్టీలు చేసుకుంటూ మద్యం బాటిల్ లను హెలిప్యాడ్ స్థలంలోనే పగుల కొడుతూన్నారు ఇదే చెరువు కట్టపై క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేయడంతో ప్రతి సంవత్సరం మహిళలు పిల్లలు ఈ స్థలంలో సద్దుల బతుకమ్మ ఆటలు ఆడడం తో పాటు గణేషుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గణనాథులను నాయిని చెరువు లోనే నిమజ్జనం చేయడానికి ఇదే చెరువు కట్ట మీది నుండి క్రేన్ ద్వారా నిమజ్జనం చేసుకోవడం జరుగుతుందని జమ్మికుంట పట్టణంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఇక్కడికి చేరుకుంటారని నిమజ్జనం లో భాగంగా కాళ్లకు చెప్పులు లేకుండా ప్రజలు భక్తి శ్రద్ధలతో వస్తారు కాబట్టి మద్యం బాటిళు పగలగొట్టడం వలన ప్రజల కాళ్ళకు గాయాలు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పోలీసు అధికారులు స్పందించి ఇట్టి పవిత్ర ప్రదేశంలో మద్యం సేవించకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి తాగుబోతుల కట్టడి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## వివాదానికి పరిష్కారం లభిస్తేనే సంబంధాలు మెరుగుపడతాయి

- భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- బలగాల ఉపసంహరణకు సంబంధించిన సమస్యలు 75 శాతం పూర్తయ్యాయని వ్యాఖ్య
- సరిహద్దులో చైనా సైనికీకరణ పెరుగుతుండడమే అతిపెద్ద సవాలన్న జైశంకర్
- జెనీవాలో జరిగిన 'జెనీవా సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీ'లో మాట్లాడిన విదేశాంగ మంత్రి

## ఆదివాసి మహిళ ను అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్ ఎస్కే ముగ్ధూమ్ ను ఉరితీయాలని డిమాండ్




**నిందితుడు ఎస్కే ముగ్ధుమ్ ను వెంటనే ఉరి తీయాలి ఆదివాసి మహిళా సంఘాల డిమాండ్...**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 12** ఇటీవల జైనూర్ మండలంలోని దేవగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళపై అత్యాచారం హత్యా ప్రయత్నం చేసిన నిందితుడు ఆటో డ్రైవర్ ఎస్కే ముగ్ధూమ్ నిందితుడిని కఠినంగా ఉరి తీయాలని కోరుతూ బెజ్జూర్ మండలంలోని ఆదివాసి మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ భూమేశ్వర్ కు కౌటాల సిఐ రమేష్ ముత్యం కు బెజ్జూర్ మండల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని వినతి పత్రాలను అందించారు . ఈ సందర్భంగా ఆదివాసీ మహిళా సంఘాల వారు మాట్లాడుతూ గిరిజన మహిళలపై ప్రతి దినం అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి జైనుర్ ఘటన నిందితుడిని వెంటనే ఉరి తీయాలని వారు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షులు పోర్తెటి శ్రీదేవి పద్రం పుష్పలత ఏనుక అమృత మడవి నిర్మల కోరేత ప్రేమల పోర్టేటి పద్మ అత్రం శకుంతల మడవి మమత బుర్రి చిన్నక్క సునీత గవుడే ఆనంద మడవి లక్ష్మి మడవి నిర్మల కొడప పద్మ సద్మేక బయక్క తలండి మమత మరుబాయ్ ఎర్మ లలిత గిరిజన జేఏసీ నాయకులు సిడం సకారం ఆదివాసీ కొలావార్ మన్నెవర్ సేవా సంఘం మండల అధ్యక్షులు పెద్దల శంకర్ ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు కోరెత తిరుపతి మాజీ ఎంపీటీసీ ఆత్రం సాయి సద్మేక రమేష్ ఆదివాసీ కొలవర్ మన్నెవర్ సేవ సంఘం జిల్లా సహాయక కార్యదర్శి పోల్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు






## రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలి

- రాహుల్ గాంధీ మాట్లాడే మాటలను సంఘ విద్రోహ శక్తులు సమర్థిస్తుంటాయన్న బీజేపీ నేత
- ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అని నిలదీత
- హైడ్రా పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం
- ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదు

# మహిళల భద్రతే షి టీం లక్ష్యం

**విద్యార్థులు సెల్ ఫోన్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**


**మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం**

**షి టీం అధికారి శ్రీలత పట్టణ సిఐ వరగంటి రవి**




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 12**
మహిళల భద్రతే షి టీం లక్ష్యమని మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి అండగా షి టీం అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల కాకతీయ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళల పట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించ కూడదని అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షి టీం ఎప్పుడూ పనిచేస్తూ ఉంటుందని ఏ సమస్య వచ్చినా స్థానిక పోలీసులకు గాని షీ టీం అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటి నుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అంతే కాకుండా సెల్ ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. సెల్ ఫోన్ వాడకం ద్వారా మంచి ఎంత ఉందో అంత కంటే ఎక్కువగా చెడు ఉంటుందని కాబట్టి సెల్ ఫోన్ అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీకు ఎప్పుడు ఎలాంటి సమస్య ఉన్నా మీ తల్లిదండ్రులకు కానీ మీ గురువులకు లేదా స్థానిక పోలీసులకు షీ టీం సభ్యులకు తెలపాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి





**నిర్మలా దేవి బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 12**
ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీ బిజెపి అని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి అన్నారు. బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . జమ్మికుంట పట్టణంలో యువత పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం తీసుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మోడీ పరిపాలన వున్నదని నిర్మలా దేవి కితాబిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని వారు ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టీ వున్నదని తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకుంటున్నారని దానికి నిదర్శనమే మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు సీట్లు అని అన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్నారని వారు ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటారని నిర్మలా దేవి భరోసా ఇచ్చారు. బీజేపీ కార్యకర్తలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయించాలని సూచించారు. తటస్థంగా ఉన్న వ్యక్తులను యువతను మహిళలను రైతులను కార్మికులను పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ కైలాస కోటి గణేష్ కొలకాని రాజు మోతే స్వామి ఇటిక్యాల స్వరూప వీరితో పాటు యాభై మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...!


**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి**

**మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం లో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ**



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 12**
ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం నేల కొండపల్లి మండలాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్వర్ణ కుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు రెండు మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు 11 లక్షల 50 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. బేబీ స్వర్ణ కుమారి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారన్నారు. పాలేరు ప్రజలకు ఏ కష్టం వచ్చినా మంత్రి పొంగులేటి శీనన్న ఆదుకుంటారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మద్దుల పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ శాఖమూరి రమేష్ తాటికొండ కిరణ్ అశోక్ దూది మెట్ల వెంకట్ నాగరాజు వెంకన్న ఉన్నం రాజశేఖర్ తదితరులు ఉన్నారు.


## క్రాంతి కాలనీలో గణేష్ లడ్డు ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న మనోజ్ కుమార్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12:**గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మేడిపల్లి క్రాంతి కాలనీలో పాలకుర్తి శేషగిరిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఘనంగా పూజలు అందుకున్న గణాదీషున్ని ఆరవ రోజు కాలనీ వాసులందరూ గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు దేవతామూర్తుల వేషధారణలో అలరించారు. ఘనంగా పూజలు అందుకున్న గణాదీశుని లడ్డు మహా ప్రసాదాన్ని వేలం వేయగా క్రాంతి కాలనీకి చెందిన మనోజ్ కుమార్ రూ. 10,116/-లకు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి శేషగిరిరావు మాట్లాడుతూ గణాధిపతి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని గణాదీశున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్15 డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ గణేష్ పూజలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి సత్యనారాయణ రెడ్డి ఎం శ్రీనివాస్ గౌడ్ హరి కిషన్ శ్రీనివాస్ నాయుడు చంద్రశేఖర్ యాదవ్ రాజేందర్ రెడ్డి రవికుమార్ శ్రీనివాస్ చారి ఉదయ్ అల్లూరయ్య ప్రభాకర్ శర్మ సుబ్బారెడ్డి సూదగాని రవికుమార్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర నగర్ లో గణనాథుని కి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 12:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా చందా నగర్ డివిజన్ పరిధిలోని ఇంద్ర నగర్ మరియు గంగారం లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద పూజ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రఘునందన్ రెడ్డి మిరియాల రాఘవ రావు కట్ట శేఖర్ రెడ్డి అలీ హరి కిషన్ సౌందర్య రాజన్ రషీద్ పృథ్వీరాజ్ రెడ్డి ప్రవీణ్ నందు యాదవ్ బబ్లు శ్యామ్ అమిత్ ప్రభాకర్ రెడ్డి సునీత రెడ్డి రషీద్ శివ కృష్ణ నర్సింగరావు సుధాకర్ ప్రవీణ్ కిరణ్ నవీన్ కిషోర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని లను సన్మానించిన డిఐఈఓ




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 12:** కోరుట్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర్లు సందర్శించారు అలాగే ఈ సందర్శనలో భాగంగా గత సంవత్సరం ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థిని లు అర్ఫియా బేగం జర ఆఫ్షన్ నబిలా ఫాతిమా లను సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌస్ రెహమాన్ ఎన్ ఎస్ ఎస్ పి ఒ గంగా ప్రసాద్ అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్ నటరాజన్ హబీబ్ ప్రశాంత్ సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ కళాశాల బృందం పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**షణ్ముఖ వెలుగు టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 12:** కోరుట్ల లోని వాగులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ ఆర్డీవో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16 17 తేదీ లలో గణపతి నిమజ్జనం ఉన్నందున భారీ విగ్రహాలను క్రేన్లు పడవల సహాయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిమజ్జన ప్రదేశాలలో గజ ఈతగాళ్లు ను హెల్పర్ లను అందుబాటులో ఉంచాలని వారిని గుర్తు పట్టే విధంగా టీ షర్టులు అందజేయాలని సూచించారు. భారీ విగ్రహాలు ఉన్నందున కరెంటు పోల్స్ కిందికి కుంగిపోయి వైర్లు కిందికి వేలాడుతున్న స్థలంలో షాట్ సర్క్యూట్స్ కాకుండా వైర్లను ప్రస్తుతానికి తీసివేయాలని లేదా వైర్ల ఎత్తు పెంచాలని అధికారులను ఆదేశించారు.

## అఖండ నంది అవార్డు అందుకున్న సుగతి ఫౌండేషన్ బాలెంల రమేష్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 12:** గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ డాక్టర్ నందమూరి తారక రామారావు కళా మందిరంలో సుగతి ఫౌండేషన్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలానికి చెందిన సుగతి ఫౌండేషన్ చైర్మన్ బాలెంల రమేష్ కు ఉత్తమ సోషల్ వర్కర్ గా అఖండ నంది అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సుగతి ఫౌండేషన్ చైర్మన్ బాలెంల రమేష్ మాట్లాడుతూ మా సేవలను గుర్తించి అఖండ నంది అవార్డు ఇచ్చిన గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు

## అంగన్ వాడి ఒకటోవ సెంటర్ లో పిల్లలకు చిత్రాలతో బోధన



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 12:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంగన్ వాడి ఒకటవ సెంటర్ లో పోషణ మహోత్సవ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ మధురమ్మ ముఖ్య అతిథిగా హాజరై పోషకాహార విలువల గురించి పిల్లలకు తల్లులకు తెలియజేశారు. ప్రీ ప్రైమరీ ప్రీ స్కూల్ కిట్టు ను కథల పుస్తకాలను చాట్స్ ను రకరకాల చిత్రాలను చూయిస్తూ వాటిపై ఉన్న చిత్రాలను తెలియపరుస్తూ పిల్లలకు చిత్రాల్లో గల బొమ్మలను కనిపెట్టే విధంగా పాఠాలు నేర్పారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి 1 సెంటర్ టీచర్ పూల పల్లి రాములమ్మ అంగన్ వాడి రెండవ సెంటర్ టీచర్ పి.సోమేశ్వరి అంగన్వాడి ఆయా జయమ్మ గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సుతారపు సాలయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన సుతారపు సాలయ్య బుధవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## మానవత్వం చాటుకున్న బాల్య స్నేహితులు....

### 20,500 /- రూపాయలు ఆర్థిక సహాయం అందజేత




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన జూలూరి వెంకటయ్య (60) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఆయన పెద్ద కుమార్తె చిన్ననాటి మిత్రులైన 2007 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని స్నేహితుల అందరి సహకారంతో ఇరువై వేల ఐదు వందల రూపాయలు సహాయం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో మంటిపల్లి సతీష్ యాదవ్ గోలి నరసింహ లోడే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పిర్జాదిగూడ బోడుప్పల్ మేయర్లు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 12:** పీర్జాదిగూడ బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మేయర్ లు అమర్ సింగ్ తోటకూర అజయ్ యాదవ్ లు కోరారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మేయర్లు కలిశారు. మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమర్ సింగ్ ముఖ్యమంత్రి ని మొదటిసారి కలిశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ బొడుప్పల్ లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఎస్ఎన్డీపీ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపిక నరసింహారెడ్డి బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## సీతారాం ఏచూరి మృతి పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి సంతాపం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12:** వామపక్ష యోధుడు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని ఆయన మరణంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఎదిగిన ఒక మంచి జాతీయ స్థాయి నాయకుడిని కోల్పోయిందనీ ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

# అడ్డగూడూరులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024 ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సూర్యా పేట జిల్లా సభ్యత్వ సహా ప్రముఖ్ కూరాకుల వెంకటేశ్వర్ రావు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు కు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల వెంకటేశ్వర రావు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మాట్లాడుతూ సెప్టెంబర్ 2 న భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభమైన సభ్యత్వ కార్యక్రమం జిల్లాలో మండలంలో కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రపంచంలోని అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం సభ్యత్వం లో ముందు వరుసలో ఉందన్నారు. బిజెపి పార్టీలో చేరాలనుకునే వారు 8800 00 2024 నెంబర్ కు మిస్ కాల్ ఇచ్చి ఈ దేశం కోసం ధర్మం కోసం ఈ దేశ అభివృద్ధి కోసం అందరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు.తెలంగాణ లో సాధారణ ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు వేసి 36 శాతం తో రెండవ స్థానంలో బిజెపి ఉందన్నారు. బూతు కు 200 సభ్యత్వాల చొప్పున రాష్ట్ర లో 50 లక్షల మందిని సభ్యులుగా నమోదు చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీగా మారడం ఖాయం అన్నారు

ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వ కన్వీనర్ దేశ బోయిన నాగరాజు మండల పార్టీ ఉపాధ్యక్షులు మరాటి కుమారస్వామి కొత్తోజు నవీన్ లింగాల నరసింహ మండల కార్యదర్శి నిమ్మల యాదగిరి కుమార్ జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి మండల మాజీ అధ్యక్షులు మేకల ఇమాన్యుల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు బీరుమల్లు అజింపేట్ బూత్ అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్ అడ్డ గూడూరు బూత్ అధ్యక్షులు కృష్ణారెడ్డి రాములు చీపిరి యాదిగిరి తదితరులు పాల్గొన్నారు

# వివి రావు పేట్ గ్రామానికి అదనంగా బస్సు ట్రిప్పులు పెంచాలి




**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 12:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలంలోని వివి రావు పేట్ గ్రామానికి జగిత్యాల నుండి బస్సు ట్రిప్పులు అదనంగా పెంచాలని బుదవారం జగిత్యాల డిపో మేనేజర్ జి సునీత ను కలిసి వినతి పత్రం అందించిన వివి రావు పేట్ గ్రామ మహిళా సంఘాల నాయకులు. ఈ విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు చెప్పగా జగిత్యాల డిపో మేనేజర్ సునీత కు ఫోన్ చేసి మారుమూల ప్రాంతమైన వివి రావు పేట్ గ్రామానికి తప్పకుండా అదనంగా బస్సులు పెంచాలి అలాగే జగిత్యాల నుండి వివి రావు పేట్ మీదుగా ఖానాపూర్ నిర్మల్ బస్సులు నడిపించాలని అవసరమైతే రవాణా శాఖ మంత్రితో మాట్లాడుతానని డిపో మేనేజర్ తో మాట్లాడి సహకరించిన జువ్వాడి నర్సింగ్ రావు కు మహిళల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు పడాల మానస విఓఏ బాలసాని సుమలత మచ్చర్ల సుజాత కల్లెడ రాధ మక్కల పుష్ప కాసర్ల లక్ష్మి చందనగిరి భూమిక యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోతు శేఖర్ యువజన కాంగ్రెస్ నాయకులు సకినపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్త దాం రాజ్ పల్లి పల్లి గ్రామంలోని రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిషేకం ప్రత్యేక పూజ అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో రాపుల్స్ యూత్ అధ్యక్షులు మామిడల రాకేష్, క్యాషియర్ మామిడాల శ్రీనివాస్ యూత్ సభ్యులు పులి తిరుపతి బద్దం శ్రీనివాస్ రెడ్డి కాటి పల్లి ప్రశాంత్ కోగూరు నర్సయ్య సింగు నరేష్ ఉడుత శేఖర్ అన్వర్ మహేష్ మంచినీళ్ల వాడకట్టు సభ్యులు కాటి పల్లి ఆది రెడ్డి ఏలేటి మహేష్ కాటి పల్లి రాజేందర్ బెజ్జారపు సతీష్ రాజ రెడ్డి సుధాకర్ పులి మధు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 12:** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు కంటి వైద్య శిబిరంలో ఎంపికైన 40 మందికి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రి లో ఉచిత కంటి వైద్యం చేయించుకున్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గూండా రాకేష్ కోశాధికారి నాంపల్లి వేణు గోపాల్ మహాజన్ శివకుమార్ కటుకం రాకేష్ వెల్మల శ్రీనివాస్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి మహిళకు తీవ్ర గాయాలు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 12:** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో బుదవారం రోజు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొగిలిపేట గ్రామానికి చెందిన రాణవేణి చిన్న లింబన్న మరియు మల్యాల లింగు ఇద్దరు కలిసి టూ వీలర్ బండి పై తమ తమ తోట లోకి రామ చిలుకలు కావాలి కి వెళ్లే క్రమంలో మెట్ పల్లి ఖానాపూర్ రోడ్డు పైకి రాగానే మెట్ పల్లి వైపు అతి వేగంగా వెళ్తున్న లారీ వారిని ఢీ కొట్టగా లింబన్న అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా లింగు అనే మహిళ కు తీవ్ర గాయాలు కాగా మెట్ పల్లి లోని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుని భార్య పిర్యాదు మేరకు లారీ డ్రైవర్ సయ్యద్ ముస్తాక్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# డ్వాక్రా మహిళలకు త్వరలో ఎలక్ట్రానిక్ ఆటోల పంపిణీ

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాద్ సెప్టెంబరు 12:** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సరికొత్త పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. అందులో మరీ ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో పథ కాలను ప్రవేశపెడుతున్నా రు. ఇప్పుడు తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నా రు. డ్వాక్రా మహిళలకు సంబంధించి తాజాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం కొలు వుదీరిన రెండు రోజులకే 6 గ్యారెంటీ ల్లో రెండు గ్యారం టీలను అమలు చేసింది కాంగ్రెస్. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిన తర్వాత ఒక్కొక్క గ్యారెంటీని ప్రారంభించుకుంటూ వస్తోంది. తాజాగా ప్రభుత్వం డ్వాక్రా పొదుపు సంఘాల మహిళ లకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపి ణీ చేయాలనీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు గా సమా చారం వస్తోంది. ఈ మేరకు నిన్న జనగామ జిల్లా పాలకుర్తిలో ఓ మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోను పంపిణీ చేశారు. దీంతో ఆ మహిళ సంతోషం వ్యక్తం చేసింది. డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలకు లేదా ఆమె కుటుంబంలో లైసెన్స్ ఉన్న వ్యక్తికి ఈ ఎలక్ట్రిక్ ఆటోను ఇవ్వను న్నారు. అయితే ప్రభుత్వం స్త్రీ నిధి లోన్ నుంచి ఈ ఎలక్ట్రిక్ వెహికల్ ను కొను గోలు చేసి ఇవ్వనున్నారు అయితే మహిళలు ఇలా తీసుకున్న ఈ రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆటోలకు ఛార్జింగ్ పాయింట్ల కోసం ప్రభుత్వ అధికారులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు.



## పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 12:** 2021 డిసెంబరు తర్వాత రెండు రోజుల క్రితం 70 డాలర్ల దిగువకు చేరిన బ్యారెల్ చమురు ధర ప్రస్తుతం 72 డాలర్ల వద్ద కొనసాగుతున్న బ్యారెల్ చమురు ధర రష్యా నుండి తక్కువ ధరకు చమురు వస్తున్న నేపథ్యంలో అక్కడి నుండి దిగుమతి చేసుకోవాలని యోచన ఈ మేరకు సంకేతాలు ఇచ్చిన పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్.



## మెట్ పల్లి పోలీస్ సర్కిల్ పరిధిలో పిడిఎస్ బియ్యం పట్టివేత

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు:** బుధవారం రోజున మెట్ పల్లి పోలీస్ సర్కిల్ పరిధిలో సీఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 120 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో ఒక పౌల్ట్రీ ఫామ్ లో 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఆకస్మిక దాడి నిర్వహించి పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు ఈ బియ్యాన్ని నిల్వ ఉంచిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ ఐదుగురు వ్యక్తుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఇందులో ఒకరు పరారైనట్లు తెలిపారు అలాగే మెట్ పల్లి పట్టణంలో వేంపేట నుండి ఆర్మూర్ కు పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో కొత్త బస్టాండ్ వద్ద మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఒక ఆటోను తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల కు పైగా పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి ఆ ఆటోను సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి తెలిపారు




## మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి బిల్వార్చన





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 11:** మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున తేనె అభిషేకం సువర్ణ పుష్పాభిషేకం వినాయకుడికి ఇష్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మి చాడ చందు శైలజ దంపతులు పాల్గొని వినాయకునికి విశేషమైన పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు పుల్లూరి జగదీశ్వర్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ దొంతుల లక్ష్మీనారాయణ కొత్త నవీన్ ఎలగందుల అజయ్ చిట్టి మిల్లి శ్రీనివాస్ బండారి గోపి దొంతుల సంతోష్ చింత లవ కుమార్ తాటి పాముల లక్ష్మీపతి మంత్రి గంగాధర్ జిల్లా నవీన్ బండారి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం... హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం లంచ్ మోషన్ పిటిషన్

**రూ.261 కోట్ల విద్యుత్ బకాయిల చెల్లింపుపై వివాదం**

**విద్యుత్ కొనుగోలు బిడ్‌లో డిస్కంలు పాల్గొనకుండా అడ్డుకున్న డిస్పాచ్ సెంటర్**

**దీంతో హైకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వం**

బీఆర్ఎస్ హయాంలో ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. బకాయిలు చెల్లించకపోవడంతో తెలంగాణ డిస్కమ్‌లు విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. రూ.261 కోట్ల బకాయిలు చెల్లించాలని పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. దీంతో డిస్కమ్‌లను నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా అడ్డుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ట్రాన్స్‌కో-జెన్‌కో సీఎండీ రొనాల్డ్ రాస్ వాదనల కోసం హైకోర్టుకు వెళ్లారు. విద్యుత్ బకాయిల చెల్లింపులకు సంబంధించి చాలాకాలంగా వివాదం కొనసాగుతోంది. మరోవైపు, తెలంగాణ డిస్కమ్‌లు ఈ విషయమై సీఈఆర్సీని ఆశ్రయించాయి.

## రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

ఉన్న మహానాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారని.. ఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని కాంగ్రెస్ బలోపేతానికి పనిచేయాలని ఖర్గే సూచన చేశారన్నారు. కాంగ్రెస్ కార్యకర్త మొదలుకొని సీనియర్ నాయకులను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన స్థానాలకంటే ఎక్కువ సాధించి మళ్ళీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయబోతున్నామన్నారు. మంత్రివర్గ విస్తరణ గురించి సీఎం, ఏఐసీసీ పెద్దలు మాట్లాడారని.. వారే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటు అయ్యేంత వరకు పాత కమిటీలు పనిచేస్తాయన్నారు. బాధ్యతలు చేపట్టాక కొత్త కార్యవర్గంపై అధిష్టానంతో చర్చలు జరుపుతానని చెప్పారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌కు అధికారాన్ని ఇచ్చారని.. సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. కమిటీల్లో అన్ని సామాజికవర్గాలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు సమయం ఇచ్చిందని... మరికొంతమంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేటీఆర్ సవాళ్ళను పట్టించుకునే స్థితిలో లేరని... ప్రతిపక్ష పాత్ర ఇస్తే దాన్ని కూడా సమర్ధవంతంగా నిర్వహించే స్థితిలో లేరని విమర్శించారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అలాగే అరికపూడి గాంధీ సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని.. సాంకేతికంగా ఆయనకు పీఏసీ ఛైర్మన్ ఇచ్చామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా

**హైదరాబాద్:** ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా అని ప్రశ్నించారు. మన రాష్ట్రం ఎటు పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్షన్, రౌడీ రాజకీయాలకు తెలంగాణను అడ్డాగా మార్చేస్తుంటే బాధగా ఉందన్నారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గూండాలతో దాడి చేయిస్తారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేకపోవడమేనా అని నిలదీశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్నందునే కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేశారన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఉడుత ఊపుల దాడులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. ఇంతకు మించిన ప్రతిఘటన తప్పదంటూ కేటీఆర్ హెచ్చరించారు.

## సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత.. హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకున్నది. సీపీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని శంషాబాద్ పీఎస్‌కు తరలిస్తున్నారు. అయితే, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని విడుదల చేయడంపై బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం తెలిపారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేశారు. అరెస్టు చేయకపోతే కోర్టు వెళ్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసంపై ఎమ్మెల్యే గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. కౌశిక్‌రెడ్డి ఇంటిపై కోడి గుడ్లు, టమాటాలు విసిరేశారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కుర్చీలతో దాడికి దిగారు. ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వచ్చిన గాంధీని పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. అయితే, దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ సీపీ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగింది. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దాడిని ప్రోత్సహించిన సీఐ, ఏసీపీలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు బలవంతంగా అరెస్టులకు దిగారు. బీఆర్ఎస్ నేతలను ఈడ్చుకుంటూ వాహనాల్లో పడేశారు. ఈ క్రమంలో హరీశ్‌రావును పోలీసులు లాక్కువెళ్లేందుకు ప్రయత్నించగా హరీశ్‌రావు కిందపడిపోయారు. ఈ క్రమంలో ఆయన చేతికి గాయమైనట్లు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## వికలాంగులకు యాభై శాతం ఆర్టీసీ బస్సు పాసులు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** మండలంలోని రాపల్లి పేట గ్రామానికి చెందిన వికలాంగులకు టీజీఎస్ ఆర్టీసీ బస్సు పాసు లను విబివో చంద్రమౌళి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలో యాభై శాతం సబ్సిడీతో రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు.ఇంకా ఎవరైనా వికలాంగులు ఉంటే సదరం సర్టిఫికెట్లు ఆధార్ కార్డు జిరాక్సు లతో పాటు ఒక ఫోటో యాభై రూపాయలు దగ్గరలోని బస్సు పాస్ కౌంటర్ల వద్దకు తీసుకొని వస్తే వెంటనే ఫాక్స్ సౌకర్యం కల్పిస్తామని చంద్రమౌళి వివరించారు.

## రైతు పొలంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామ రైతు దుర్గం నరేష్ (32) తన పొలంలో పనులు చేసుకుంటున్న సమయంలో పాము కాటు వేయడంతో హుటాహుటిన సమీపంలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావటంతో ఆసుపత్రి ఓపి లో ఉన్న వైద్యులు విజయ్ కుమార్ పాము కాటుకు గురైన వ్యక్తిని పరిశీలించి పరీక్షించి పాము కాటుకు విరుగుడు ఔషధం ఇవ్వడంతో ప్రస్తుతం పాము కాటుకు గురైన వ్యక్తి కండిషన్ బాగు గానే ఉందని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా 108 ప్రభుత్వ వాహనంలో భూపాల్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

## ఎస్సై ని సన్మానించిన ఫోటో వీడియో గ్రాఫర్స్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎస్సైగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రజినీకర్ ను గురువారం ఆలేరు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయపురం నరసింహులు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ లు తునికి దశరథ శనిగరం శ్రీనివాస్ గుండు మధుసూదన్ కోలా నరేష్ ఆకుబత్తిని ప్రభాకర్ సీసా రాజేష్ ఇప్పకాయల ప్రభాకర్ రాయపురం శేఖర్ వట్టిపల్లి శ్రీనివాస్ రాయపురం శ్రీనివాస్ గంజి వెంకటేష్ రాయపురం భాస్కర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంసా పత్రాన్ని అందుకున్న పులిపలుపుల మహేష్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 12:** రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నాలుగు రక్త దాన శిబిరాలు నిర్వహించి అత్యధిక యూనిట్స్ డొనేషన్ చేసినందుకు జనగాం జిల్లా వైద్యాధికారి డాక్టర్ దివ్య చేతుల మీదుగా ఆ సంస్థ అధ్యక్షుడు పులిపలుపుల మహేష్ గురువారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో మిన్నా అనే ఉద్దేశంతో ఎన్నో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా మున్ముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.




## ఆలేరు ఎస్సైని సన్మానించిన వాసవి పరపతి సంఘం

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 12:** ఆలేరు పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్ స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రజనీకర్ ను ఆలేరు వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఆ సంఘం అధ్యక్షుడు సముద్రాల ఐడియా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సరాబ్ సంతోష్ సభ్యులు సముద్రాల రవి తోట ప్రశాంత్ బెలిదె సంతోష్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com